క్లుప్తంగా

31న క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 31న మండలంలోని నెల్లికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచితంగా ముందస్తు నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ ట్రస్టు ప్రతినిధి జీఎల్ఎన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డుతో రావాలని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాలికల హాస్టల్‌లోకి చొరబడిన యువకుడి అరెస్ట్

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల వసతి గృహం ప్రహరీ దూకి లోనికి చొరబడిన యువకుడిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన కలకొండ మధు ఈ నెల 26న అర్ధరాత్రి దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల వసతి గృహంలోకి చొరబడేందుకు ప్రహరీ దూకగా వాచ్‌ఉమెన్ సపావత్ కమల గమనించి కేకలు వేసింది. దీంతో అక్కడికి చేరుకున్న ఉపాధ్యాయుడు రామకృష్ణ యువకుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా రామకృష్ణ, కమలపై దాడి చేసి పారిపోయాడు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గురువారం నిందితుడు మధును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఎంపీటీసీ బైండోవర్

మిర్యాలగూడ అర్బన్ : సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వివిధ వ్యక్తుల మధ్య, వర్గాల మధ్య పలు రాజకీయ పార్టీల మధ్య గొడవలు సృష్టించే విధంగా పోస్టులు పెట్టిన వ్యక్తిని పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం దిలావర్‌పూర్‌కు చెందిన ఎంపీటీసీ బెజ్జం సైదులు అలియాస్ సాయి సామాజిక మాధ్యమంలో పలు పోస్టులు పెట్టడంతో అవి వైరల్‌గా మారి ఘర్షణలకు దారి తీసేలా మారాయి. దీంతో పోలీసులు అతడిని సత్ప్రవర్తనతో మెలగాలని సూచిస్తూ గురువారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సంవత్సర కాలంలో ఈ బైండోవర్‌ను అతిక్రమిస్తే రూ.1లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.

డీఈ కార్యాలయానికి లైన్‌మెన్ అటాచ్

మిర్యాలగూడ అర్బన్ : లైన్‌మెన్ తన విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో అతడిని డీఈ కార్యాలయానికి అటాచ్ చేసినట్లు రూరల్ ఏడీఈ కె.రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దామరచర్ల మండలంలోని కల్లేపల్లి, తూర్పుతండా, తిమ్మాపురం, పడమటితండా, పుట్టలగడ్డ గ్రామాలకు లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసచారి విద్యుత్ బిల్లుల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు బిల్లుల్లో అవకతవకలు జరిగాయని, అందుబాటులో ఉండకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

డబ్బాలు తొలగింపు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ప్రధాన పోస్టాఫీసు, గాంధీపార్క్ వద్ద గల వివిధ డబ్బాలను మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పోలీసుల సహకారంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీపీఓ సోమయ్య, టీపీఎస్ అక్బర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది మౌలానా, సైదులు ఉన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

కొండమల్లేపల్లి : ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ జన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణకంటి కిరణ్ గురువారం కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 202లోని ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్న వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని ఆక్రమణ చెర నుంచి విముక్తి కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రమావత్ సురేష్‌నాయక్, అంజి, సత్యనారాయణ తదితరులున్నారు.

'పోలీసుల అత్యుత్సాహంతోనే వల్లభరెడ్డిపై కేసు నమోదు'

నిడమనూరు : నిడమనూరు మండలం తుమ్మడంకు చెందిన యడవెల్లి వల్లభరెడ్డిపై నారాయణగూడ పోలీసులు అత్యుత్సాహంతో కేసు నమోదు చేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యడవెల్లి లహరి మృతి కేసు సంఘటనలో ఆమె తల్లిదండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయకున్నా నారాయణగూడ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈవిషయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవెల్లి రంగశాయి రెడ్డిని అదుపులోకి తీసుకోలేదన్నారు. అలా వచ్చిన వార్తలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రంగశాయి రెడ్డి కుటుంబంపై కావాలని కేసు బనాయించారని తెలిపారు.

పాఠాలు.. సమాచారమంతా ట్యాబ్‌లోనే

- విద్యార్థుల హాజరు, స్టాక్ ఇతర వివరాలు నమోదు
- హెచ్‌ఎంలకు తప్పిన తిప్పలు
- నిపుణుల వీడియోల ద్వారా బోధన
- ఎంతో ఉపయోగంగా ఉన్నాయంటున్న ఉపాధ్యాయులు


కోయగూరోనిబావి ప్రాథమిక పాఠశాలలో ట్యాబ్ ద్వారా పాఠాలు వింటున్న విద్యార్థులు

గుర్రంపోడు : విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతోపాటు పాఠశాలల సమస్త సమాచారం తక్షణమే అందించేందుకు ఇటీవల ప్రభుత్వం పాఠశాలలకు అందించిన ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం వివరాలు ప్రతి రోజూ నమోదు చేయాల్సి ఉంటుంది. తొలిమెట్టు ప్రగతి, ఫార్మటీవ్ అసైన్‌మెంట్, సమ్మెటీవ్ అసైన్‌మెంట్ మార్కుల నమోదు, మధ్యాహ్న భోజన బియ్యం బిల్లు, స్టాక్ వివరాలు లాంటివి పలు రకాల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. గతంలో వీటి నమోదుకు ఉపాధ్యాయులు ఇంటర్నెట్ సెంటర్లకు పోవాల్సిన అవసరం ఉండేది. పాఠశాలలకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయడంలో హెచ్‌ఎంలు పడే ఇబ్బందులు ట్యాబ్‌లతో తీరాయి. అధికారులు ఎప్పటికప్పుడు గుగూల్ షీట్‌లో అడిగే తక్షణ సమాచారాన్ని వెంటనే అప్‌లోడ్ చేయడానికి వీలుపడుతుంది. 'మన ఊరు మన బడి' పనుల ఫొటోలు తదితర సమాచారం ఎప్పటికప్పుడు అందించవచ్చు.

బోధనకు ట్యాబ్‌ల వినియోగం

గుర్రంపోడు మండలంలో 41 పాఠశాలలకు ఈ ట్యాబ్‌లను ప్రభుత్వం అందించింది. అయితే విద్యార్థులను ఆకట్టుకునేలా నిపుణులతో రూపొందించిన పాఠ్యాంశాల బోధనకు ఈ ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. 'దీక్ష' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అన్ని సబ్జెక్టు పాఠ్యాంశాల బోధనను విద్యార్థుల చూపించడం వల్ల వారిలో ఆసక్తి కలిగి భాగా అర్థం చేసుకుంటున్నారు. యూట్యూబ్ నుంచి తెలుగు, ఇంగ్లీషు రైమ్స్‌ను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులతో రాగయుక్తంగా పాడించడం వల్ల వారు సలుభంగా నేర్చుకోగలుగుతున్నారు.

హెచ్‌ఎంలకు అవగాహన కల్పిస్తాం



ట్యాబ్‌లను ఇప్పటికే పాఠశాలల్లో వినియోగిస్తున్నారు. ఇంకా సమర్థవంతంగా వినియోగించేలా వాటిలో యాప్‌ల ఇన్‌స్టాలేషన్, ఆన్‌లైన్ ప్రక్రియలపై హెచ్‌ఎంలకు అవగాహన కల్పిస్తాం. ట్యాబ్‌లను ఎలా వినియోగించాలనే నిపుణుల యూ ట్యూబ్ వీడియోలు హెచ్‌ఎంల గ్రూప్‌లో షేర్ చేశాం. ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతంగా చేయడానికి ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయి.

– తరి రాము మండల విద్యాధికారి

బాధ్యత హెచ్‌ఎంలదే

పది మంది కంటే విద్యార్థులు ఎక్కువగా నమోదైన అన్ని పాఠశాలలకు ఒక ట్యాబ్ చొప్పున పంపిణీ చేశారు. ట్యాబ్ తీసుకున్న హెచ్‌ఎం స్కూల్ స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ట్యాబ్‌ల పూర్తి బాధ్యత హెచ్‌ఎంలదే. హెచ్‌ఎం ఐఎస్‌ఎంఎస్ ఫోర్టల్‌లో తమ పాఠశాల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లతో రిజిస్టర్ చేయాల్సి ఉంటుంది. 4 జీబీ ర్యామ్, 64 జీబీ మెమరీ కలిగిన ఈ ట్యాబ్‌లలో కావాల్సిన వివరాలను భద్రపరుచుకోవచ్చు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం

- ఎమ్మెల్యే నోముల భగత్


తిరుమలగిరి : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలో 92మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్ తదితర పథకాలు కూడా అమలు కాకుండా ఆగిపోతాయన్నారు. తహసీల్దార్ పాండు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగయ్య, సర్పంచ్ వస్త్రపురి మంగమ్మరామలింగయ్య, ఇస్తం నగేష్, బాణావత్ కైకాబిక్షా నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నాగేండ్ల వెంకట్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల నాసర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మమ్మ, మొగలయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

హాలియా : కళ్యాణలక్ష్మి పథకం నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిందని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, ఆరుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నాయకులు వెంపటి శంకరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి యనమళ్ల సత్యం, మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, పోశం శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, అన్వరుద్దీన్, పంగ లక్ష్మణ్, శ్రీను, మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ సింహగర్జన కరపత్రాలు ఆవిష్కరణ

ఆగస్టు 6న నల్లగొండలోని చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీసీ సింహగర్జన కరపత్రాలను గురువారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భగత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, నాయకులు నారాయణ, ప్రసన్న, రమణముదిరాజ్, యాదగిరి, సైదులు, కీర్తి, శ్రీనివాస్, రవీంద్రచారి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం


ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో రూ.2.51కోట్లతో చేపట్టనున్న ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతనమైన షటిల్ బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీఓ మక్బూల్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి ఎంపీపీ మాధవరం సునితా జనార్ధన్‌రావు, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి, డీఈ లింగారెడ్డి, ఏఈ శంకర్, జయప్రకాశ్, పొన్నెబోయిన సైదులు, చిత్రం ప్రదీప్, వేముల రాజు, కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్‌కు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి గురువారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పలువురు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, జోగయ్యగౌడ్, ఈరటి శంకర్, పిట్టల సాయిలు, కొప్పుల రాములు, సుమన్, యాదయ్య పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

హాలియా : మండలంలోని ముక్కమాల గ్రామపంచాయతీలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఉచితంగా పండ్ల మొక్కలు, జ్యూట్ బ్యాగులను ఆ గ్రామ సర్పంచ్ గోన నరేందర్‌రావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల పెంపక బాధ్యత మనందరిపై ఉందన్నారు. మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


దేవరకొండ : శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహ

మిర్యాలగూడ టౌన్ : ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి వారికి నోటీసులు ఇచ్చామని, మరి ప్రమాదకరంగా ఉన్న మూడు గృహాలను ఖాళీ చేయించి కూల్చివేయనున్నట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలో భాగంగానే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రిస్క్ టీం మూడు విడతలుగా ఉండి 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. ఇంటి పరిసరాల్లో ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబరు– 7382221839 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

దేవరకొండ : భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శిథిలావస్థకు చేరిన ఇళ్లను ఆయన మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యతో కలిసి పరిశీలించారు. కూలడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లలో ఉండకూడదని ఆయన ఇంటి యజమానులకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 2,14,15,16,18వార్డుల్లో ఇప్పటి వరకు శిథిలావస్థకు చేరిన 20ఇళ్లను గుర్తించి ఇప్పటికే వారికి నోటీసులు అందజేసినట్లు కమిషనర్ వెంకటయ్య తెలిపారు. వారి వెంట ఎస్ఐ సతీష్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


టీ9 టికెట్‌పై అవగాహన కల్పిస్తున్న డీఎం

దేవరకొండ : ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్‌ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ బస్టాండ్ వద్ద నూతనంగా ప్రవేశపెట్టిన టీ9 టికెట్‌పై ప్రయాణికులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.50తో టీ9(30)టికెట్ తీసుకుంటే 30కిలోమీటర్లు రానుపోను అన్ని రూట్లలో పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. అదే విధంగా రూ.100తో టీ9(60)తీసుకున్న ప్రయాణికులు రానుపోను పల్లె వెలుగు బస్సుల్లో 60కిలో మీటర్లు ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ రెండు టికెట్లు తీసుకొనే ప్రయాణికులు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ప్రయాణించవచ్చని తెలిపారు. వివరాలకు ప్రయాణికులు ఆయా బస్ కండక్టర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.ఆయన వెంట ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం


అబ్దుల్ కలాం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న పలు సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పేదరికం నుంచి దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం యువతకు ఆదర్శప్రాయుడని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, ఐజేయూ రాష్ట్ర నేత కలిమల నాగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 8వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కలాం కష్టపడి చదివి శాస్త్రవేత్తగా ఎదిగారని, దేశానికి అవసరమైన అణుబాంబుల తయారీకి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావూరి శ్రీను, యాదవ సంఘం నాయకులు మురళియాదవ్, జర్నలిస్టులు వెంకన్న, వేణు, రమేశ్‌నాయక్, బాలాజీ, ధనుంజయ, రంగా శ్రీనివాస్, సుమన్, వెంకట్, బొంగరాల మట్టయ్య, నాయకులు లావూరి శ్రీను నాయక్, ఆజ్మీర లింగానాయక్, లావూరీ శ్రీను పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మిర్యాలగూడ అర్బన్ : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టీయుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు కలిమెల నాగయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడశాఖ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద గురువారం సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు రంగా శ్రీనివాస్, బాలాజీ, పేర్ల వెంకటయ్య, విజయ్, శ్రీనాథ్, కరుణాకర్, రమేష్ నాయక్, బండా వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ : జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే) దేవరకొండ డివిజన్ నాయకులు గాదె గిరిధర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీను, లింగం, వైఎస్ కరుణాకర్, మణి, శ్రీనివాస్, రమేష్,గాజుల వినయ్, సైదులు పాల్గొన్నారు.

హోముతండాలో కూలిన ఇల్లు


కూలిన ఇంటి పైకప్పు రేకులు

అడవిదేవులపల్లి: వర్షానికి మండలంలోని జిలకరకుంటతండా గ్రామపంచాయతీ పరిధిలోని హాముతండాలో కుర్ర బాలాజీకి చెందిన ఇల్లు, ఇంటి పైకప్పు గురువారం కూలిపోయింది. దీంతో ఇంట్లోని సామగ్రి ధ్వంసమై రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. తనను ఆదుకోవాలని కోరుతూ మండల తహసీల్దార్ కార్యాలయంలో బాధితుడు వినతిపత్రం అందజేశాడు.

ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలని ధర్నా

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల గోడ దూకి ఒక వ్యక్తి అమ్మాయిలను ఇబ్బంది పెట్టిన ఘటనపై ఆర్‌సీఓ విచారణ చేపట్టలేదని, వెంటనే అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆ పాఠశాల ఎదుట గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. స్వేరో రాష్ట్ర కమిటీ సభ్యులు నాగునాయక్ మాట్లా డారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయక్, వినోద్‌నాయక్, రాజు, సైదా, పాల్గొన్నారు.

కోతుల బెడదను నివారించాలని వినతి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని పలు వార్డుల్లో కోతుల బెడదను నివారించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావుకు పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రధానంగా పట్టణంలోని 5, 7, 14, 15, 20, 21, 43వ వార్డుల్లో విపరీతంగా కోతులు, కుక్కలు సంచరించడంతో రోడ్లపై వెళ్లేవారిని వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్మన్‌లు తక్షణమే స్పందించి కోతులు, కుక్కల బెడద నుంచి బయటపడేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో దేశిడి శేఖర్‌రెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, క్రికెట్ జానీ, రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్‌కుమార్, పాతూరి శరత్‌బాబు, ఫర్వేజ్, ఓరుగంటి శివకుమార్, కాసర్ల రామారావు, మొబైల్ శ్రీను, ఇమ్రాన్, శేఖర్ పాల్గొన్నారు.

ఎరువులు తక్కువ మోతాదులో వాడాలి

చందంపేట : పత్తి అధిక దిగుబడికి గాను తక్కువ మోతాదులో ఎరువులను వాడాలని ఏఓ మల్లారెడ్డి సూచించారు. గురువారం మండలంలోని రేకులగడ్డ, యాపలపాయతండా, చిత్రియాల గ్రామాల్లో పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఏఈఓ అభిలాష్, భోజ్యానాయక్, నర్సయ్య, వెంకటయ్య ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన

మిర్యాలగూడ టౌన్ : ఈవీఎంల వినియోగంపై పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీఎం శేషయ్య మాట్లాడుతూ ఈవీఎంల ద్వారా విలువైన ఓటును ఏ విధంగా వినిమయోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్‌నాయక్, ధనుంజయ, అక్బర్ అలీ తదితరులున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

వేములపల్లి : చెక్ డ్యాం నిర్మాణంలో అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సీపీఎం మాడుగులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. గురువారం మాడుగులపల్లి మండలంలోని ఆగామోత్కూర్‌లో చెక్ డ్యాం నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలతో చెక్ డ్యాం కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, శ్రీను, వెంకన్న, సైదులు, లక్ష్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


త్రిపురారం : రైతులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

త్రిపురారం : కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కంపాసాగర్ కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని కేవీకే కంపాసాగర్‌లో రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా విడుదలవుతున్న నిధులు, రాజస్థాన్‌లో నిర్వహించే కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు. అనంతరం రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి కేంద్రాల ప్రారంభం, సల్ఫర్ పూత, యూరియాపై కేవీకే శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, రాములమ్మ, రైతులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : వ్యవసాయంలో తీసుకువచ్చే నూతన శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షులు సీతారాంరెడ్డి, రాష్ట్ర కోశాధికారి కన్మంత రెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీ భవన్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నగదు బదిలీ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, రమేష్, బీజేవైఎం రాష్ట్ర నేత చిల్లంచర్ల అభి, జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, వెంకన్న తదితరులున్నారు.

మిర్యాలగూడ అభివృద్ధికి ప్రభుత్వం కృషి


సమస్యలు తెలుసుకుంటున్న సిద్ధార్థ

మిర్యాలగూడ : పట్టణాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. గురువారం పట్టణంలోని ఈదులగూడెం 4వ వార్డు భరత్‌నగర్‌లో రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు వంటి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సారథ్యంలో మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీను, నందకిశోర్, వెంకటరమణ, శ్రీనివాస్, విజయ్, బాబి, శ్రీను, షోయబ్, పాషా, రత్నకుమార్, కిరణ్, శైలేందర్, నాగరాజు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

చందంపేట : ఉపాధి హామీ పథకం కింద 2023–24 సంవత్సరానికి గాను పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ రాములునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి ఐదు ఎకరాలలోపు భూమి ఉండడంతో పాటు విద్యుత్ సౌకర్యం కలిగి ఉన్న ఎస్సీ, ఎస్టీ చిన్న సన్నకారు రైతులు అర్హులని తెలిపారు. తోటల పెంపకానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఎంపీ సోయం బాబురావు దిష్టిబొమ్మ దహనం


ఎంపీ సోయంబాబురావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : లంబాడాలను గిరిజనుల జాబితా నుంచి తొలగించాలని కేంద్రమంత్రికి ఎంపీ సోయం బాబురావు లేఖ రాయడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణంలో ఆయన దిష్టిబొమ్మను ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్ధు నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధనావత్ చందునాయక్, బాలునాయక్, సందీప్‌నాయక్, చంటినాయక్, విలేష్‌నాయక్, అవినాష్‌నాయక్, పవన్‌నాయక్, సురేష్‌నాయక్, లిట్టు, రాము, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణను మరో మణిపూర్ చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూడావత్ రవినాయక్ తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడాలను గిరిజన జాబితానుంచి తొలగించాలని ఎంపీ సోయం బాబురావు ప్రకటించడం దారుణమన్నారు. రాబోయో ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం ఇటువంటి వాఖ్యాలను చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాపానాయక్, బాబునాయక్, దేశిరాం నాయక్, వినోద్‌నాయక్ తదితరులున్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

చింతపల్లి : మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మిషన్ భగీరథ కార్మికులు గునమోని శ్రీనివాస్, చింతకుంట్ల యాదయ్య, పోలె శివ, కాశయ్య, వినోద్‌కుమార్, యాదగిరి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిండి : అంగన్‌వాడీ టీచర్లకు బీఎల్‌ఓ డ్యూటీ రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని చెర్కుపల్లిలో అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, అరుణ, లావణ్య, చంద్రకళ, ఫాతిమా, భారతి, పద్మ, శోభ పాల్గొన్నారు.